# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 56   క్రిష్ణా, గురువారం 20- 11 - 2025   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్) నవంబర్ 19**కృష్ణా మచిలీపట్నం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఉంగుటూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం రుచి చూసి విద్యార్థులతో ముచ్చటించారు.

## ప్రభుత్వం ద్వారానే రైతం గానికి కనీసం మద్దతు ధర

**ఆరబోసిన ధాన్యపురాసులను పరిశీలించిన నాదెండ్ల మనోహర్ కాగిత**









**పెడన, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 19 క్రిషా** పెడనలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ .సమస్యలు పరిష్కరిస్తు.. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంది. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రభుత్వం ద్వారానే రైతాంగానికి కనీసం మద్దతు ధర లభిస్తుంది.. ఉమ్మడి జిల్లాలో ధాన్యం తరలించేలా చర్యలు తీసుకున్నాం.. రైతులెవరు ఆందోళన చందనవసరం లేదు.. పెడన నియోజకవర్గం గూడూరు, పెడన రోడ్లపై ఆరబోసిన ధాన్యపురాసులను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్ . మరియు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాము గత ఏడాది తో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశాము క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్స్ లో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాము ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసాము ఇప్పటి వరకు 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశాము రైతులు ఇబ్బందులు కలగకుండా అవసరమైన 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాగిత




**పెడన, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 19 క్రిషా** పెడన నియోజకవర్గం పెడన మండలం ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ .ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.

పెడన నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు.తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే

## కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు

–రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**గూడూరు,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 19** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా పెడన గూడూరు మండలం గూడూరులోపర్యటించారు.మంత్రి నాదెండ్ల మనోహర్ కి స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. పెడన నియోజకవర్గం లోని పెడన గూడూరు మండలాల పర్యటనలో భాగంగా ఆయన గూడూరు జాతీయ రహదారిపై ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడారు. ఈ ఏడాది పంట దిగుబడిపై రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు... కౌలు రైతులకు ప్రాధాన్యతనిస్తూ రైతు సేవ కేంద్రాల ద్వారా 50వేల టార్పాలిన్ పట్టాలను ఉచితంగా కౌలు రైతులకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కౌలు రైతు కార్డులు లేనప్పటికీ ఈ క్రాప్ ద్వారా పంట నమోదైన ప్రతి రైతు వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా పర్యటన





**పామర్రు,( క్రైమ్ కౌంటర్ )నవంబర్ 19** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జనసేన పార్టీ పి ఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా పర్యటకులో భాగంగా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం తాడింకి హైవే లో రైతులు తో మాటామంతి కార్యక్రమంలో మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తో కలిసి పాల్గొన్న పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు , పమిడిముక్కల మండల అధ్యక్షులు మరియు మరియుమొవ్వ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సనక కిరణ్ , రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు , పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు , తోట్లవల్లూరు మండల అధ్యక్షులు శనివారపు కృష్ణ సుమన్ , నూశెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధురాలు దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000/- నగదు అందించిన డాక్టర్ మనోజ్



**ఏలూరు జిల్లా : ముదినేపల్లి మండలం::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** పేద వృద్ధురాలు దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000/- నగదు అందించిన డాక్టర్ మనోజ్ ముదినేపల్లి మండలంలోని పేరూరు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వీర్ల అంకమ్మ(80) వృద్ధాప్య సమస్యల వల్ల ఈరోజు తెల్లవారుజామున మరణించిన వార్త తెలిసి, నిరుపేదరాలైన అంకమ్మ మరణ వార్త విన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా 5,000/- వేల రూపాయలు నగదును.. మరణించిన అంకమ్మ సన్నిహితులకు దహన సంస్కారాల నిమిత్తం అందించారు మృతురాలి సన్నిహితులు అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లకు కృతజ్ఞతలు తెలియ చేశారు


## కనుమరుగవుతున్న వీధి నాటకాలు




**పెడన,( క్రైమ్ కౌంటర్ ) నవంబర్ 19** పూర్వం గ్రామాల్లో కలలను కండ్లకు కట్టినట్టుగా చూపిస్తూ పౌరాణిక.. సాంఘిక.. నాటక ప్రదర్శనలు నిర్వహించేవారు. అని చెప్పుకోవడం వినే ఉంటాం. కానీ మారిన టెక్నాలజీ ప్రభావంతో నాటకాలు గ్రామాలలో కనుమరుగవుతున్నాయి. ఆ ప్రభావంతో ఈ ప్రదర్శనలు చూసేందుకు ప్రజలు అంతగా ఆసక్తి చూపడం లేదు. మరి నాటక రంగానికి పునర్జీవం వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కళాకారులు కోరుతున్నారు. పౌరాణిక. సాంఘిక నాటకాల వల్ల గ్రామాల్లో కళాకారులు వారి యొక్క ప్రదర్శనలను ఏర్పాటు చేసి కుటుంబ కుటుంబాలను పోషించుకునే వాళ్లమని కళాకారులు అంటున్నారు. మళ్లీ పౌరాణిక. సాంఘిక నాటకాలను ఆడుకునేందుకు ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చి కళాకారులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నూతన భవన గదులను ప్రారంభించిన కాగిత






**కృత్తివెన్ను ,(క్రైమ్ కౌంటర్) నవంబర్ 19** స్థానిక జడ్పీహెచ్ఎస్ రాళ్ళరేవు నందు చిన్నగొల్లపాలెం గ్రామ వాస్తవ్యులు ప్రముఖ కాంట్రాక్టర్ పార్వతి సామెత మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణ దాత మరియు చైర్మన్ చందు వీర వెంకట సుబ్బారావు ఆర్థిక సహాయం తో సదరు పాఠశాల పై అంతస్తూ నందు నిర్మించిన 4 అదనపు తరగతి గదులను పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చే ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో తన సోదరుడు చందు కృష్ణమూర్తి (బుజ్జి ) ఏఎంసి చైర్మన్ ఒడుగు తులసీ రావు మండల పార్టీ అధ్యక్షులు రేవు చిన్నకేసువులు ఉపాధ్యక్షులు కొండ, సూరగని బ్రహ్మం, పరమేశ్వరావు, జవహర్ లాల్ ఎస్ఎంసి చైర్మన్ మురళి, వీర్రాజు, సత్యనారాయణ,అబద్దం మండల విద్య శాఖ అధికారి ఎస్ కే డి వి ప్రసాద్ రావు, హెచ్ఎండి రాజ్యలక్ష్మి, భూలోకం, ఆరవ రాజా మోహన్, గంగజాలం వీఆర్వో సి ఆర్ పి దినేష్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవతో ' రైతులకు భరోసా-ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్
















**గూడూరు, ( క్రైమ్ కౌంటర్) నవంబర్ 19** పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పిఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ ద్వారా పెడన నియోజకవర్గంలో 24,202 మంది రైతులకు గానూ 16 కోట్ల 3 లక్షలు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ. 20 వేలు అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమం అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. 24 గంట్లోనే ఖాతాల్లోకి నగదు! మంత్రి భరోసా!



బుధవారం ఉదయం ఉయ్యూరు మండలంలో మంత్రి నాదెండ్ల పర్యటించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, ఎండి ఎస్ డిల్లీరావు, జిల్లా కలెక్టర్ డీ తదితర అధికారులతో కలిసి మండలంలోని గండిగుంట%-%2 రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోలు సాంకేతిక సిబ్బందితో మాట్లాడి అందుబాటులో ఉన్న గోనె సంచులు, రవాణా వాహనాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సతీష్ కుమార్ పొలంలో పండించిన ఎంటియు 1262 రకం ధాన్యం తేమ శాతాన్ని మంత్రి సమక్షంలో పరీక్షించారు.. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం ఉండాల్సిన తేమ.. 15.9 శాతం వచ్చింది. అంతకుమించి తేమశాతం ఉన్న ధాన్యాన్ని రైతుకు సమ్మతమైతే ఒక శాతానికి ఒక కేజీ చొప్పున మినహాయింపు చేస్తున్నట్లు వివరించారు. అక్కడికి చేరుకున్న రైతులతో మంత్రి ముఖాముఖి మాట్లాడి ధాన్యం సేకరణలో వారికున్న సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ పారదర్శకంగా చేపడుతూ రైతులకు అండగా ఉన్నామని అన్నారు. రైతు సేవ కేంద్రాల (ఆర్ఎస్కే) ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మద్దతు ధర ఇచ్చి 24 గంటల్లోపే రైతు ఖాతాలకు నగదు జమ చేస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే నేటికి 2 వేల శాతంతో అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వాతావరణ మార్పులకు రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆర్ఎస్కే ల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. జిల్లాలో ఎక్కడా కూడా గోనె సంచుల కొరత, రవాణా వాహనాల ఇబ్బందులు లేకుండా గత సంవత్సరపు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 6.52 కోట్ల గోనె సంచులు ఆర్ఎస్కే ల ద్వారా రైతుల కల్లాల వద్దకే చేరుస్తున్నామన్నారు. రైతులకు గత సంవత్సరం 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందించామని, అయితే ప్రస్తుతం పూర్తిగా ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఈ నెలాఖరుకల్లా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, డిసెంబరులో 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయనున్నామని తెలిపారు. జిల్లాలో 99 శాతం ఈ%-%పంట పూర్తి చేశామని, కౌలు రైతులకు గంటల వ్యవధిలోనే ధాన్యం కొనుగోలు నగదు జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వాతావరణ మార్పుల సమయంలో ప్రభుత్వ సూచనలను పాటిస్తూ పంటను సురక్షితంగా కాపాడుకునేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వాటి ద్వారా నిన్న మంగళవారం వరకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఆర్ఎస్కే లలో నాణ్యమైన గోనె సంచులు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఉన్నా ఆర్ఎస్కే లలోని సిబ్బందిని సంప్రదించి సహాయం పొందాలని రైతులకు సూచించారు. వరి కోత యంత్రం మళ్ళీ రాదనే ఆందోళనలో, పరిపక్వానికి రాని వరి పంటను ముందుగానే కోసి నష్టపోవద్దని, అవసరమైనప్పుడు వరి కోత యంత్రాన్ని పంపించి కోత కోయిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఊరూరా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పండగ..

రైతుల ఖాతాల్లో రెండో విడత నిధులు జమ..
ఎన్‌టీఆర్ జిల్లాలో రూ. 79.72 కోట్ల మేర అన్నదాతలకు లబ్ధి..
-కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మరియు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం.





**ఎన్టీఆర్ జిల్లా,జగ్గయ్యపేట, నవంబర్ 19,(క్రైం కౌంటర్ డెస్క్):** అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే లక్ష్యంగా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తోందని.. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు.

బుధవారం జగ్గయ్యపేట మండలం, బండిపాలెంలో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం 2025–26కు సంబంధించి రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ. 7వేలు జమకాగా, ఇప్పుడు రెండోవిడతలో మరో రూ. 7 వేలు చొప్పున మొత్తం 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ. 79.72 కోట్లు జమచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన కలెక్టర్ లక్ష్మీశ ప్రజాప్రతినిధులతో కలిసి మెగా చెక్‌ను రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల్లో ప్రగతి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు కీలకమని... వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా మెరుగైన ఆదాయాలు రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఉద్యాన పంటలకు కూడా ప్రాధాన్యమివ్వాలని.. ఈ పంటల వల్ల అధిక ఆదాయాలు పొందొచ్చన్నారు. తలసరి ఆదాయం, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), జీవీఏల్లో వృద్ధి లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో సాగు కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. డ్రోన్లను, జీవ ఎరువులను ఉపయోగించుకోవడం, ప్రకృతి సాగును అనుసరించడం, పశు పోషణ తదితరాల ద్వారా లభించే ఆర్థిక చేయూతతో రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. సాంకేతికతను కూడా పంటల సాగుకు అందిపుచ్చుకోవాలని సూచించారు.

**సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేయూత: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

సాగును లాభసాటిగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలకు చేయూతనిస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేలా రైతులు సేంద్రియ వ్యవసాయానికి, యాంత్రీకరణకు చేరువకావాలన్నారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడొద్దని.. ప్రకృతి సేద్యంతో బహుళ ప్రయోజనాలున్నాయన్నారు. పశు పోషణ, జీవాల పోషణ వల్ల అదనపు ఆదాయాలను పొందొచ్చని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగును చేపట్టాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ అనేది కరువు పరిస్థితుల నుంచి గట్టెక్కిస్తుందని.. అందువల్ల రైతులు తమ పొలాల్లో పంట కుంటలను ఏర్పాటు చేసుకోవాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సూచించారు. కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. విపత్తుల సమయంలోనూ రైతులకు ఇబ్బంది లేకుండా ఆదుకుంటోందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ సేద్య విధానాలను అనుసరించడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లోనూ అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ కార్యక్రమాలు సందడిగా సాగాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆర్‌డీవోలు.. ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీ సి.భవాణీ, పీఏసీఎస్ ల ఛైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో అన్నదాతలకు రూ.19.91 కోట్లు జమ...

సహజ పద్ధతిలో వ్యవసాయంపై దృష్టి పెట్టండి..
-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.
మూలపాడులో రెండోవిడత పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని..



**ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, 19(క్రైం కౌంటర్ డెస్క్ ):** రాష్ట్రంలో పండగను తలపించింది అన్నదాత సుఖీభావ,మైలవరం నియోజకవర్గంలో అన్నదాతలకు రూ.19.91 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని రెండో విడత జమ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో 'పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' పథకాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా పీఎం మోడీ, సీఎం చంద్రబాబు ప్రసంగాలను వర్చువల్ గా తిలకించారు. రైతన్నల ఆనందోత్సాహల నడుమ పూర్తిగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులతో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ

"ఎన్డీఏ సర్కారు ఒక పక్క అభివృద్ధి చేస్తూనే... పేదలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నేడు పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు రెండో విడతగా అందజేస్తోందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 30,241 మంది రైతులకు లబ్ధి కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ యోజన కింద మైలవరం నియోజకవర్గంలో రూ.4.79 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 23,933 మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. గత ప్రభుత్వం కంటే ఈ కూటమి ప్రభుత్వం అదనంగా సాయం అందజేస్తోంది. రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోంది. ధాన్యం విక్రయించిన సొమ్ము కూడా 24 గంటల లోపే చెల్లిస్తోంది.సూపర్ సిక్స్ హామీలైన స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచింది.

అన్నదాత సుఖీభవ రెండో విడత కూడా ప్రభుత్వం అమలు చేసింది. దీనివల్ల రాష్ట్రంలో 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,135 కోట్ల లబ్ధి చేకూరుతుంది. రైతు సోదరుల తరపున ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంతో పాటు యాంత్రీకరణపై దృష్టి పెట్టాలి. డ్రోన్ టెక్నాలజీని కూడా సద్వినియోగం చేసుకోవాలి. పంటమార్పిడితో అత్యుత్తమ ఫలితాలు ఉంటాయి. రసాయనిక ఎరువులు తగ్గించాలి. సహజ పద్ధతిలో పంటలను సాగుచేయాలని సూచించారు.

ఇందులో భాగస్వామ్యులైన రైతు సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. " అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చీమలు అలా ఒకే వరుసలో వెళ్తుంటాయ్.. ఎందుకు.?

ఇంటర్నెట్ డెస్క్: చీమలంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని వింటుంటాం. వాటిని ప్రేరణగా తీసుకుని అలా వరుసగా ముందుకెళ్లాలని చాలా సందర్భాల్లో మనకు అలాంటి మాటలూ వినిపిస్తుంటాయ్. చీమలా.. అలుపెరగని జీవిగా శ్రమించాలని ఎందరో మహానుభావులు ఉద్బోధిస్తూనే ఉంటారు. మరి ఆ చీమలు అలా ఒకే వరుసలో ముందుకు కదలడానికి కారణాలేంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.స్కౌట్‌ను అనుసరిస్తూ.. క్రమశిక్షణకు మారుపేరైన చీమలు.. ఫెరోమోన్లు అనే రసాయన సంకేతాలను అనుసరిస్తాయి. అందువల్లే అవి వరుసలో కదులుతుంటాయని నిపుణులు వివరిస్తున్నారు. చీమల దండులో.. ఒకటి ఆహారాన్ని పసిగట్టినప్పుడు అది స్కౌట్‌గా వ్యవహరిస్తుంది. ఆ స్కౌట్ చీమ తిరిగొచ్చే క్రమంలో దారి పొడవునా ఫెరోమోన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది. దానిని బాటగా అనుసరించి మిగతా చీమలు ముందుకు కదులుతాయని పరిశోధకులు వెల్లడించారు. ఈ పద్ధతి ఆహారాన్ని వెతకడం కోసమే కాకుండా.. వాటి సైన్యానికి ఆపద తలెత్తిన సందర్భంలోనూ.. మరో మంచి ప్రదేశాన్ని వెతికే క్రమంలో ఈ మార్గాన్ని ఏర్పాటుచేసుకుని ముందుకు సాగుతుంటాయి.స్కౌట్ చీమతో పాటు.. ఆ మార్గంలో ప్రయాణించే మరిన్ని చీమలు కూడా ఫెరోమోన్‌ను విడుదల చేస్తూ వాటి సైన్యం అనుసరించేందుకు మార్గం సుగమం చేస్తాయని అధ్యయనాల్లో వెల్లడైంది. ఈ ఫెరోమోన్ వాసన ఎంత గాఢంగా ఉంటే.. మిగతా చీమలు వాటికి అంతగా ఆకర్షితమవుతాయి. అలా చీమల దండు దారి తప్పకుండా, సమయం వృథా కాకుండా ఆహార వనరులను చేరుకునేందుకు ఈ రసాయనం తోడ్పడుతుంది. అవి ఒకే లైన్లో కదలడం వల్ల.. శక్తిని ఆదా చేస్కోవడం సహా సమర్థవంతగా పనిచేస్తాయి. ఇలా ఒకే మార్గంలో ప్రయాణించడం ద్వారా అవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటి పనులను ముగించుకుని తిరిగి వచ్చేందుకూ వీలు కల్పిస్తుంది.

# కో ఆప్షన్ పదవికి 'పల్లె' నామినేషన్..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,నవంబర్ 19(క్రైం కౌంటర్ డెస్క్):** కొండపల్లి మున్సిపాలిటీలో మైనార్టీ కోటలో కో ఆప్షన్ పదవీ కోసం పల్లె రాణి నామినేషన్ వేశారు. బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు నామినేషన్ పత్రం అందజేశారు. గతంలో ఆమె బీజేపీ తరపున ఇబ్రహీంపట్నం మండలం నుంచి బీజేపీ తరుపున జడ్పిటీసీగా పోటీ చేసే అవకాశం వచ్చింది. పార్టీ నిర్ణయం మేరకు పోటీ నుంచి విరమించుకుంది. ఆమె భర్త పల్లె నరేష్ కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 14 వార్డు నుంచి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేశారు. గతంలో బీజేపీలో పలు పదవులు కూడా చేశారు. మరోసారి బీజేపీ నుంచి కో ఆప్షన్ పదవీ ఆశిస్తున్నారు. పార్టీలో క్రియశీల సభ్యత్వం కలిగి ఉన్న తమకు అవకాశం కల్పించాలని పల్లె నరేష్ బీజేపీ జిల్లా, నియోజకవర్గ నాయకులను కోరుతున్నారు.

# మైలవరంలో వైసీపీని మరింత బలోపేతం చేయాలి..

ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..
గుంజ శ్రీనివాసు కు వై.ఎస్.జగన్ సూచన..




**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం,నవంబర్ 19(క్రైం కౌంటర్ డెస్క్):** మైలవరం నియోజకవర్గం లో వైసీపీని మరింత బలోపేతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సూచించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు బుధవారం వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీపై ప్రజల్లో మంచి స్పందన ఉందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని, కార్యకర్తలకు మనోధైర్యం ఇస్తూ అండగా నిలవాలని సూచించారు జగన్. అనంతరం జగన్ కు కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు.

# కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం: మంత్రి సత్యకుమార్



అమరావతి, నవంబర్ 19: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన జరిపేందుకు ఇండియన్ కౌన్సెల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. బుధవారం అమరావతిలో మంత్రి సత్యకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోదన పూర్తి చేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ. 6.2 కోట్లను నిధుల రూపంలో ఇస్తుందని తెలిపారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని వల్ల రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారని గుర్తించడం ద్వారా ముందుగానే వారికి చికిత్స అందించేందుకు వీలుకలుగుతుందన్నారు.అలాగే కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని చెప్పారు. దీనిపై అతి త్వరలో పరిశోధన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాలతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలార్ డాక్టర్ రవిరాజ్ నేతృత్వంలో ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలను ఐసీఎంఆర్ పరిగణలోకి తీసుకుని ఈ కిడ్నీ వ్యాధుల మూలలపై పరిశోధనకు ఆమోద ముద్ర వేసిందని వివరించారు.

# సినిమా




## ఇదెక్కడి ట్విస్టు సామీ.

బిగ్ బాస్ సీజన్ చివరి దశకు చేరుకుంది. మరో మూడు నాలుగు వారాల్లో ఈ సీజన్ ముగియనుంది. మరోవైపు ఇప్పుడు హౌస్ లో ఎమోషనల్ మూమెంట్స్ ప్రేక్షకులను హత్తుకుంటున్నాయి. ఫ్యామిలీ వీక్ లో భాగంగా తమ ఇంట్లో వారిని చూసి ఎమోషనల్ అవుతున్నారు. ప్రతి లెవల్లో జనాలను ఎంటర్టైన్ చేస్తూ.. ఎమోషనల్ చేస్తూ సాగుతుంది. ముఖ్యంగా ఈవారం రీతూ, డీమాన్ ఇద్దరి మధ్య ఫైట్.. సంజన ఫ్యామిలీ ఎంట్రీ.. ఇలా ఎన్నో ఇంట్రెస్టింగ్ క్షణాలు చూస్తూ అడియన్స్ సైతం ఎంజాయ్ చేస్తున్నారు. ఇదెలా ఉంటే.. అటు ఎలిమినేషన్ సమయం కూడా దగ్గరపడింది. ఈ వారం ఎవరు ఎలిమినేటర్ కాబోతున్నారనే సస్పెన్స్ కూడా నెలకొంది.బిగ్ బాస్ సీజన్ 9.. ముందు నుంచి తనూజకు ఫేవర్ చేస్తున్నారనే ప్రచారం నడుస్తుంది. ఆమె తప్పు చేసినా హోస్ట్ నాగార్జున, బిగ్ బాస్ సైతం ఆమెను ఒక్క మాట అనకపోవడం.. తనూజను ఎదురిస్తే ఇక ఆ కంటెస్టెంట్ పని అంతే అంటూ నెట్టింట మీమ్స్, ట్రోల్ జరుగుతున్నాయి. ఇక 11వ వారంలో కెప్టెన్ తనూజకే నామినేషన్ పవర్ ఇచ్చి. ఆమెకు నచ్చిన కంటెస్టెంట్స్ కు 1, 2 టోకెన్స్ ఇచ్చారు.ఈ వారం ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్ పడాల, డీమాన్ పవన్, భరణి, దివ్య నిఖిత, సంజన నామినేషన్లలో ఉన్నారు. సోషల్ మీడియా ఓటింగ్ ప్రకారం అత్యధిక ఓటింగ్ తో కళ్యాణ్ టాప్ ప్లేస్ లో దూసుకుపోతున్నాడు. ఆ తర్వాత ఇమ్మాన్యుయేల్, భరణికి సైతం మంచి ఓటింగ్ వస్తుంది. కానీ డీమాన్ పవన్, దివ్య నిఖిత , సంజన డేంజర్ జోన్ లో ఉన్నట్లు సమాచారం. పదివారాల తర్వాత నామినేషన్లలోకి వచ్చిన ఇమ్మాన్యుయేల్ కు మంచి ఓటింగ్ వస్తుంది. ఈ వారం కళ్యాణ్ పడాల, భరణి, ఇమ్మాన్యుయేల్ ఇప్పటికే సేఫ్ అయినట్లు తెలుస్తోంది.

కానీ ఇప్పుడు సంజన, డీమాన్, దివ్య మాత్రం డేంజర్ జోన్ లో ఉన్నారు. నిజానికి దివ్య గత వారమే ఎలిమినేటర్ కావాల్సి ఉండగా.. ఆమెను సేవ్ చేసి గౌరవ్ ను బయటకు పంపించారు. భరణితో బాండింగ్ కోసం తనూజను టార్గెట్ చేయడమే ఆమె ఆటకు మైనస్ అయ్యింది. దీంతో ఆమెకు గత మూడు నాలుగు వారాలకు దారుణమైన ఓటింగ్ వస్తుంది. అయినప్పటికీ ఆమె సేవ్ అవుతూ వస్తుంది. అయితే ఇప్పుడు కూడా ఆమె సేవ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ దివ్య సేవ్ అయితే సంజన, డీమాన్ మాత్రమే డేంజర్ జోన్ లో ఉంటారు. వీరిద్దరిలో డీమాన్ స్ట్రాంగ్ కంటెస్టెంట్ కానీ.. గేమ్ ను మలుపు తిప్పేందుకు అతడిని బయటకు పంపిన చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. డీమాన్ సేవ్ అయితే సంజన ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ వారం ఎవరు ఎలిమినేట్ కానున్నారో తెలియాలంటే శనివారం వరకు వెయిట్ చేయాల్సిందే.





## రోజూ గుప్పెడు పిస్తా తింటే డాక్టర్‌తో పనే లేదు!

పిస్తాలోని మోనో, పాలి అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాల్లోని వాపులను దూరం చేస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

జీర్ణక్రియ, బరువు తగ్గడం:

ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తిని పెంచి, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

ఫైబర్, ప్రోటీన్ కలయిక వల్ల పొట్ట నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉంటుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

రోజువారీ స్నాక్స్‌లో భాగంగా పిస్తాలు తీసుకోవడం వల్ల అధిక కేలరీలు తీసుకోకుండా ఉంటారు.

కంటి ఆరోగ్యం:

పిస్తాలో ఉండే లుటీన్, జియాజాంతిన్ సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచి, రెటీనాను సంరక్షిస్తాయి.

ఇవి ముఖ్యంగా శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. ఇది వయసు పెరుగుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు

%పిస్తాకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే, ఇది తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు.

పిండి పదార్థాలతో పాటు పిస్తా తింటే, ఆ పిండి పదార్థాల నుంచి విడుదలయ్యే చక్కెరను నియంత్రించడంలో పిస్తా సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.

రోగనిరోధక శక్తి, చర్మ సౌందర్యం:

పిస్తాలో ఉండే విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా దోహదపడుతుంది.

విటమిన్ %దీ%6 (పైరిడాక్సిన్) రక్త కణాల తయారీలో, శరీరంలోని జీవక్రియలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చిన్న చిట్కా: రోజుకు సుమారు 30 గ్రాములు (గుప్పెడు) పిస్తాలను తినడం వల్ల మీరు ఈ అన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వాటిని ఉప్పు లేకుండా, సహజ రూపంలో తీసుకోవడం ఉత్తమం.

గమనిక: ఈ వార్త పిస్తాలలో ఉండే పోషకాలు, వాటి సాధారణ ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేస్తుంది. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేదా దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సలహా కోసం డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి.



## ఇక కేఫ్‌తో పని లేదు..

భారతదేశంలో టీ ప్రియులకు కొరత లేదు. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు దీన్ని ఇష్టపడుతారు. ఇక వర్షాకాలం, శీతాకాలంలో వస్తే ప్రతి ఒక్కరికి వేడి వేడి పొగలు కక్కే టీ కావాల్సిందే.. ప్రస్తుతం మార్కెట్‌లో రకరకాల టీలు అందుబాటులో ఉన్నాయ్.. అలాంటి ఒకటే ఈ తందూరి టీ కూడా. ఇది కొద్దిగా కాస్టీగా ఉన్న సూపర్ టేస్ట్ ఉంది. ఒక ఫ్యామిలీ మొత్తం కేఫ్‌కు వెళ్లి టీ తాగాలంటే కష్టం. కాబట్టి దుఖానానికి వెళ్ల కుండా ఇంట్లోనే మట్టి వాసనతో మైమరిపించే తందూరి టీ ఎలా తయారు చేసుకోవాలి ఇక్కడ తెలుసుకోండి.ముందుగా ఒక పాత్రలో నీళ్ళు పోసి మరిగించాలి. నీళ్లు మరిగిన తర్వాత టీ పొడి, అల్లం, ఏలకులు వేయాలి. కావాలనుకుంటే లవంగాలు కూడా వేయవచ్చు. ఈ పదార్థాలన్నీ వేసి మరిగించాలి.టీ పొడి గోధుమ రంగులోకి మారడం ప్రారంభించి, నీరు రంగు మారడం ప్రారంభించినప్పుడు, పాలు చక్కెర వేసి మరిగే వరకు వేచి ఉండండి.ఇప్పుడు, మరొక స్టవ్‌ను వెలిగించి, దానిపై నేరుగా ఒక మట్టి కుండ లేదా ఒక చిన్న మట్టి కుండను వేడి చేయండి. కుండ కొద్దిగా నల్లగా మారిన తర్వాత వేడి కుండను వెండి గిన్నెలో ఉంచండి.

తరువాత, నెమ్మదిగా, టీని అందులో పోయాలి. మీరు ఈ టీని కుండలో పోసినప్పుడు, దాని నుండి పొగ వస్తుంది. అంతే, మీ రుచికరమైన తందూరి టీ రెడీ అయిన్టే . మీరు రుచిని పెంచాలనుకుంటే, మీకు నచ్చితే కొంచెం దాల్చిన చెక్క లేదా ఏలకులు కూడా యాడ్ చేసుకోవచ్చు.

తందూరి టీ తయారుచేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు

బంకమట్టితో తయారు చేసిన గ్లాస్‌లో టీ తాగడం వల్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, గ్యాస్ అసిడిటీ నుండి ఉపశమనం కలుగుతుంది.

టీ తయారుచేసేటప్పుడు పెయింట్ చేసిన లేదా మెరుస్తున్న మట్టి కుండలను ఉపయోగించవద్దు, ఎందుకంటే ఇవి హానికరం.మట్టి కుండను ఓవెన్‌లో ఉంచి వేడి చేసినప్పుడు అది దాదాపు నల్లగా మారే వరకు వేడి చేయండి. టీ తయారుచేసేటప్పుడు, మీరు పుదీనా, చాక్లెట్ లేదా జెల్లో టీని ప్రయత్నించవచ్చు.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా హార్దిక్, బుమ్రా..

వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నవంబర్ 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అతను కేవలం టీ20 ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వర్క్ లోడ్ తగ్గించుకునే ఉద్దేశంతో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది.సెప్టెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు హార్దిక్ పాండ్యా తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ప్లేయింగ్‌కు తిరిగి వచ్చే ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హార్దిక్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున, ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు బీసీసీఐ మెడికల్ టీమ్, హార్దిక్ ఇద్దరూ కలిసి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారించాలని నిర్ణయించుకున్నారు.

ఫాస్ట్ బౌలర్ల వర్క్ లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా, జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది.

గాయం నుంచి కోలుకున్న తర్వాత, హార్దిక్ పాండ్యా ముందుగా బరోడా తరఫున సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లలో పాల్గొంటాడు. 2026లో జరగబోయే టీ20 ప్రపంచ కప్ వరకు 50 ఓవర్ల క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. వచ్చే ఐపీఎల్ తర్వాతే సీనియర్ ఆటగాళ్లు 2027 వన్డే ప్రపంచ కప్ సైకిల్‌పై దృష్టి పెడతారు.




## టీమిండియాపై తోపు రికార్డు..

న్యూజిలాండ్‌పై షాయ్ హోప్ అద్భుతమైన సెంచరీ చేశాడు. ధోని మాదిరిగా సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేశాడు. హోప్ 66 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే.. హోప్ తన సెంచరీని వెస్టిండీస్ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సాధించాడు. ఇది అతడి వన్డే కెరీర్‌లో 19వ సెంచరీ కాగా.. షాయ్ హోప్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ కారణంగా వెస్టిండీస్ జట్టు 34 ఓవర్లలో 247 పరుగులు చేయగలిగింది.

న్యూజిలాండ్‌పై తొలిసారిగా షాయ్ హోప్ సెంచరీ..

న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు పేలవమైన ఆరంభాన్ని సాధించింది. 40 పరుగులలోపు రెండు వికెట్లు కోల్పోయారు. 86 పరుగులు చేరుకునే సమయానికి సగం జట్టు పెవిలియన్ చేరారు. అయితేనేం షాయ్ హోప్ ఒక ఎండ్‌లో పాతుకుపోయాడు. ఈ క్రమంలోనే కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడటమే కాకుండా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఆ జట్టుపై తన తొలి %ాణ×% సెంచరీని కూడా నమోదు చేశాడు.

వన్డేల్లో 6000 పరుగులు..

షాయ్ హోప్ 69 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 109 పరుగులు చేశాడు. అతను 66 బంతుల్లో తన సెంచరీని చేరుకున్నాడు. ఈ సెంచరీతో హోప్ వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు పూర్తి చేశాడు. అలాగే ఈ ఘటన 142 ఇన్నింగ్స్‌లలో సాధించాడు. వెస్టిండీస్ తరపున వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు సాధించిన రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్ షాయ్ హోప్.ధోని సలహా ఆటలో మార్పు..

షాయ్ హోప్ తన ఆటలో మార్పు కోసం ధోని నుంచి కొన్ని సలహాలు అడిగాడు. ధోని ఇచ్చిన టెక్నిక్స్‌తో తన ఆటను పూర్తిగా మార్చుకున్న హోప్.. వరుసగా సెంచరీలతో అదరగొట్టాడు. అలాగే టీమిండియాపై కూడా హోప్‌రఉ మంచి ట్రాక్ రికార్డు ఉందన్నది తెలిసిందే.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com